**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.28-12-2018.**

## <u>హత్యాయత్నం కేసులో నిందితుడికి 18 నెలలు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని **గవర్నరుపేట పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం.నెం.192/2016, యు/ఎస్ 307 రెడ్‌విత్ 34 ఐ.పి.సి కేసులో** నిందితుడైన ప్రకాశం జిల్లా వివి పాలెం మండలం, చిందికోకిలపాలెం గ్రామానికి చెందిన మల్లెల రవికుమార్ అలియాస్ జబల్‌పురి (30)పై ది.28.12.2018న 7వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో నేరం రుజువైనందున యు/ఎస్ 324 ఐపిసి క్రింద నిందితుడికి 18 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ది.27.5.16న రాత్రి సుమారు 11 గంటల సమయంలో పైన పేర్కొన ముద్దాయి పాత కక్షలను పురస్కరించుకుని, మరికొంత మంది వ్యక్తులతో కలసి విజయవాడ గవర్నరుపేట ఎన్‌టిఆర్ కాంప్లెక్స్ పార్కింగ్ ప్రదేశం వద్ద రిక్షాపుల్లర్‌గా జీవిస్తున్న వంగర దుర్గా ప్రసాద్ అలియాస్ దయ్యాలు (66) అనే బ్లేడుతో ఎడమ చెవి క్రింద భాగంలో గాయపర్చడం జరిగింది. జరిగిన సంఘటనకు సంబంధించి బాధితుడు వంగర దుర్గా ప్రసాద్ నిందితుడి చేసిన నేరాల గురించి సత్యనారాయణపురం పోలీసులకు సమాచారం అందించాడన్న కోపంతో కక్షగట్టి బ్లేడుతో దాడికి పాల్పడటం జరిగింది. మల్లెల రవికుమార్‌పై విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్‌లలో 13 కేసులు నమోదు అయి ఉన్నాయి. జరిగిన సంఘటన గురించి బాధితుడు గవర్నరుపేట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్.ఐ. బి.శ్రీనివాస్ గారు కేసు నమోదు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితుడిని అదే నెలలో అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులో నిందితుడైన మల్లెల రవికుమార్‌పై ది.28.12.2018న నేరం రుజువైనందున 7వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ యు.సత్యారావు గారు నిందితుడికి యు/ఎస్ 324 ఐపిసి క్రింద 18 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసు సిఎంఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పర్యవేక్షణలో ఏఎస్ఐ శ్రీ ఎన్ఎస్ఎన్ మూర్తి గారు మొత్తం 8 సాక్షులను న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా, ప్రాసిక్యూషన్ తరపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఇజ్రాయిల్ గారు వాదనలు వినిపించడం జరిగింది.

-- xx --